# విచారణ జరిపించే వరకు స్థలాన్ని కాపాడండి




బెల్లంపల్లి మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని ప్రభుత్వ భూముల్లో 1923 తెలంగాణ సర్వే బౌండరీ యాక్ట్ అండ్ పిఓటి 1977 యాక్ట్ అండ్ రెవెన్యూ యాక్ట్ 2020 కి విరుద్ధంగా బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయం నుండి వెలువడిన ప్రొసీడింగ్ బి/588/2019 తేదీ 31-12-19 మరియు బూద కలాన్ శివారు బాలాజీ థియేటర్ పక్కన ఉన్న వివాదాస్పద భూమి లో అక్ర మంగా పోల్స్ ఏర్పాటు చేస్తూ చదును చేసిన ఈ విషయంపై మరియు సర్వే నంబర్ 170/79 పై సమగ్ర దర్యాప్తు చేసి కబ్జా కాకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్ గురువారం నాడు ఆర్డీవోకు సమర్పించిన విజ్ఞాపన పత్రం లో పేర్కొన్నాడు. బుధకలాన్ శివారు 170 పి పి 944 ఎకరాల ఎక్టెంట్ లో గల ప్రభుత్వ అసైన్డ్ భూములు కబ్జా అవుతున్నవి అని నకిలీ డాక్యుమెంట్లతో ఖాళీ స్థలాల్లో ఇంటి నంబర్లు పొందుతున్నారని గౌరవ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్య కొరకు పిటిషను 8213 ద్వారా విన్నవించటం జరిగిందని తదనుగుణంగా పిటిషను నంబర్ 8213 అనుసరించి ప్రభుత్వ భూములను కాపాడు బాధ్యత ప్రభుత్వ అధికారులదని ఉన్నత న్యాయస్థానం సూచించటం జరిగింది. ఐన బాలాజీ థియేటర్ పక్కన ఉన్న 170 పి పి స్థలంలో కాలువను అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా చదును చేస్తూ అనుమతి తీసుకోకుండా విదాస్పద భూమి లో సెలవు దినముల్లో పోల్స్ వేయటం జరుగుతున్నది .అదేవిధంగా బాలాజీ థియేటర్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రొసీడింగ్ నంబర్ 588 ఇయ్యటం జరిగిందని కానీ అది పూర్తిగా ఏకపక్షంగా రికార్డులు చూడకుండా పాత తేదీ లో ప్రొసీడింగ్ ఇచ్చినట్టుగా అనుమానం కలుగుతున్నది . కావున అట్టి ప్రొసీడింగ్స్ తప్పు అని తెలియచేస్తూ వాటిపై పూర్తి విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎం ఆర్ ఓ ఇచ్చిన ప్రొసీడింగ్ లో సర్వే నంబర్ 278 (పాత) సర్వే నంబర్ కొత్తది 170 అని తెలియ చేసారు . ఎం ఆర్ ఓ రికార్డు సరిగా పరిశీలించినట్టు లేదు కాబట్టి గతం లో 170/79 గ చలామణి అయినట్టు చూపిన రికార్డ్ ప్రొసీడింగ్ లో 170 గా ఎలా ఇచ్చారని అది పట్టా భూమిగా, అలాగే ఎలాంటి సర్వే చేసినట్టు హద్దులు ఏర్పాటు చేసినట్టు ఎఫ్ లైన్ సర్వే చేసినట్టు ఆధారాలు కూడా చూడకుండా పట్టా పాస్ బుక్ లేకుండా , డిజిటలైజ్ లేకుండా అసలు ధరణి లో మరియు ఆన్ లైన్లో ఎంట్రీ కానీ సర్వే నంబర్ కి ఎలా ప్రొసీడింగ్ ఇచ్చారనీ గతం లో 170/79 అను సర్వే నంబర్ మాగంటి రామచంద్ర రావు కు (పట్టాదారుడికి) ఉన్నట్లు ఉంది . కొద్ది రోజుల వ్యవధిలోనే అదే సర్వే నంబర్ బై నంబర్ తో 170/79 తో 3 ఎకరాల అసైన్ పట్టావేరే వ్యక్తి కి ఎలా వచ్చిందని ఇద్దరిలో ఎవరివి నకిలీవని డాక్యుమెంట్లు ఎవరు1977 పీ ఓ టి చట్టానికి వ్యతిరేకంగా డాక్యుమెంట్లు సృష్టించారని ఆయన అన్నారు,170/79 సర్వే బై నంబర్ ఇంకొక వ్యక్తి కి కేటాయించినప్పుడు ప్రొసీడింగ్ లో ఎలాంటి ఆబ్జెక్షన్స్ లేవు అని ప్రొసీడింగ్ ఎలా ఇస్తారని, రెవెన్యూ చట్టం 2020 అనుసరించి ఎం ఆర్ ఓ వివాదాస్పద భూముల యందు మార్పులు / చేర్పులు చేయు అధికారం లేదని తెలిసీ కూడా ఉన్నత అధికారుల అనుమతి లేకుండా విలువయిన కోట్ల విలువ చేసే భూములకు ప్రొసీడింగ్ మంజూరు చేసిన మండల కార్యాలయ అధికారులపై చర్యలు తీసుకొని ఉన్నత అధికారుల అనుమతి తో బెల్లంపల్లి ఎం ఆర్ ఓ కార్యాలయం నుంచి వెలువడిన ప్రొసీడింగ్ 588 రెవెన్యూ చట్టం సెక్షన్ 8 ద్వారా వాటిని రద్దు చేసి వివాదాస్పద భూమి లో చదును చేసిన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటూ, శాంతి భద్రతల సమస్య గా బావించి బాలాజీ థియేటర్ పక్కన ఉన్న స్థలం వద్దకు ఎ వ్వరిని రాకుండ 60 రోజుల వరకు యాజమాన్య హక్కు తేలేవరకు శాంతియుత వాతావరణం ఉండునట్లు ఆ స్థలం గతం లో మాదిరిగా ఖాళీ స్థలంగా ఎలాంటి పోల్స్ లేకుండా తొలగించి కోర్టు అనుమతి వచ్చే వరకు ప్రభుత్వ భూమి గా భావించే బోర్డులు పాతి గతంలో వలె ఉంచాలని ఆయన కోరారు.



## సవతి తల్లి ప్రేమను ప్రదర్శించకండి:మౌని రామ్ సింగ్

బెల్లంపల్లి మార్చి 15 ప్రజా పాలన ప్రతినిధి:పదోవ వేతన కాలపరిమితి ముగియడానికి ఇంకా నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నా పరిష్కారానికి నోచుకోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలు కో కొల్లలుగా ఉన్నాయని ప్రధానంగా సింగరేణిలో గ్రాట్యుటీ చెల్లింపులో అధికారులకు ఒక న్యాయం కార్మికులకు ఒక న్యాయంగ సంస్థ పనిచేస్తూ సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తుందని టి ఎన్టి యు సి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ఉపాధ్యక్షులు టీ మనీ రామ్ సింగ్ అన్నారు. కోల్ ఇండియా తో పాటు సింగరేణి లోనూ అధికారులకు నవంబర్ 2017 నుంచి పెంచిన గ్రాట్యుటీ రూపాయలు 20 లక్షలు అమలు చేస్తున్నారనీ కార్మికులకు మాత్రం 29 మార్చి 2018 నుండి అమలు చేయడం వల్ల వేలాది మంది రిటైర్డ్ కార్మికులు 20 లక్షల గ్రాట్యుటీ అందుకోలేక పోతున్నారని కాబట్టి కార్మికులకు కూడా నవంబర్ 2017 నుండి గ్రాట్యుటీ వర్తింపజేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం గా గెలిచిన టీబీజీకేఎస్ యజమాన్యం పై ఒత్తిడి తెచ్చి రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యుటీ ఇప్పించడానికి కార్మికుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని టి ఎం ఎన్ టి యు సి నాయకులు తెలిపారు లేనిపక్షంలో దశలవారీ గా అన్ని జిఎం ఆఫీసుల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మద్దెల రాజనర్సు, అమానుల్లాఖాన్, సిరికొండ కనకయ్య, దుకుట రాజయ్య, గంగాధర్ గౌడ్, బోల్లం మల్లయ్య , చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సన్మానించిన కౌన్సిలర్స్



జగిత్యాల, ఏప్రిల్ 15 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలోని కృతజ్ఞత సభలో 18వ వార్డును జోనల్ మార్పునుండి రెసిడెన్షియల్ జోన్ మార్పుగా ప్రభుత్వం నుండి ప్రొసీడింగ్ తీసుకువచ్చిన స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణిని 18వ వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ గట్టు సతీశ్ సిరికొండ పద్మ సింగరావ్ బొడ్ల జగదీశ్ పిట్ట ధర్మరాజు నాయకులు డిష్ జగన్ ఆనంద్ రావ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం:మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్15 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ను అన్ని విధాలుగ్గా అభివృద్ధి చేస్తామని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్మిక %డ% ఉపాధి శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి హాజరై విలువైనా సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్ సహకారంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. 23కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. అందులో పారిశుద్ధ్య నిర్వహణ, హరితహారం, పండుగల నిర్వహణ, కోవిడ్ పై పోరాటం,కుక్కల, పందుల, కోతుల బెడద నివారణ,5/-ల క్యాటీన్ కాలపరిమితి పొడగింపుసెట్విన్ సంస్థ ఏర్పాటు,వీధి దీపాల నిర్వహణ,త్రాగునీటి నిర్వహణ,మిద్దె తోటల సాగు,చెత్త తరలింపు,రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నట్లు మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## విశిష్ట ఉగాది పురస్కారం2021 అందుకున్న వికారాబాద్ జిల్లా వాసి ఏకేఆర్ రమణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజా పాలన : విద్యారంగంలో అనేక సంవత్సరాలుగా ఏకేఆర్ రమణ చేస్తున్న కృషికి గుర్తింపు లభిస్తుంది. గురువారం ఫిలాంత్రఫిక్ సొసైటీ అధ్యక్షతన పూర్వ రాజ్య సభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ అధికార హిందీ భాషా సంఘం అధ్యక్షులు పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ చేతుల మీదుగా విశాఖపట్నంలో ఏకేఆర్ రమణ ఉగాది విశిష్ట పురస్కార అవార్డును తీసుకోవడం జరిగింది.

## మత్యగిరి ఆలయంలో రామలింగేశ్వర స్వామి కళ్యాణం

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురం గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలోని అనుబంధ దేవాలయమైన శ్రీ పంచముఖ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 17 వ తేదీ శనివారం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా అర్చకులు,ఋత్వికులచే నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె రవికుమార్,ధర్మకర్తల మండలి చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వలిగొండ మండలంలో 11 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ, వేములకొండ,వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం 38 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 11 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారిని హొమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.మండల వ్యాప్తంగా వలిగొండ,అరూర్,సుంకిషాల,సంగెం, వేములకొండ, వెంకటాపురం, నర్సయ్యగూడెం, నర్సాపురం,గురునాద్ పెళ్లి,కెర్చిపల్లి, వెల్వర్తి,గోల్నేపల్లి, జాలుకాల్వ గ్రామాలలో మొబైల్ క్యాంపుల ద్వారా కరోనా నివారణకు వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నారని 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలని వైద్యులు కిరణ్ కుమార్ తెలిపారు.


**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా. ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**ప్రకటన**

దిగువ వ్యాపార కార్యకలాపాలు పరిశీలించడానికి హిందూస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం 22.04.2021న మ.2.00 గం.లకు నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం.31, సాగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లో జరుగుతుందని ఎక్స్చేంజికి తెలియజేయడమైనది.

1. 31-03-2021తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సర కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు.
2. అధ్యక్షుని అనుమతితో ఏవేని ఇతర కార్యకలాపాలు.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/-
జె.వి.ఆర్. మోహన్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00060800

ప్రదేశం: హైదరాబాద్
తేది : 14.04.2021


## గ్రామీణ యువత క్రీడలలో రాణించాలి:ఎంపీపీ అరిగెల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి15 (ప్రజాపాలన ప్రతినిధి):గ్రామీణ యువత క్రీడలలో రాణించాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు. గురువారం మండలంలోని రౌట సంకేపల్లి, పర్శ నంబాల, గ్రామాలలో పర్యటించి, పర్శ నంబాల లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ యువత చదువులతో పాటు క్రీడలలో కూడా రాణించి, మండలానికి మంచి పేరు తేవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసుకు రావాలన్నారు. అలాగే పర్శనంబాల నుండి రౌట గ్రామం వరకు చేస్తున్న గ్రావెల్ రోడ్డు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, నాయకులు కృష్ణయ్య, గ్రామ ప్రజలు ఉన్నారు.

## కోవిడ్ 19 నివారణ నిబంధనలు గురించి అవగాహన సదస్సు

మధిర, ఏప్రిల్ 15, ప్రజాపాలన ప్రతినిధి:మధిర పోలీస్ శాఖ టౌన్ ఎస్ఐ ఉదయ్ కుమార్, రూరల్ ఎస్ఐ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డి గార్డెన్స్ లో కరోనా అవగాహన దాని నియంత్రణ సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా ఏసిపి సత్యనారాయణ, మధిర సిఐ ఓ మురళి పాల్గొనికరోనా రెండో దశ విస్తృతంగా ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన తో పాటు నియంత్రణ చర్యలను చేపట్టే నిర్మూలన- నిబంధనలు మాస్కుల ఆవశ్యకత అనే అంశంపై మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు ,గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు ,మున్సిపల్ కౌన్సిలర్లు , అధికార యంత్రాంగం తో మీడియా సమావేశం నిర్వహించారు.







## డయల్ 100 పై అవగాహనా సదస్సు కార్యక్రమం



పరిగి ఏప్రిల్ 15, ప్రజాపాలన ప్రతినిధి: దోమ మండల పరిధిలోని బుడ్లపూర్ గ్రామంలో ప్రధాన చౌరస్తా దగ్గర దోమ స్టేషన్ అధికారి జనార్దన్ రెడ్డి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 68,69 జారీ చేయడం జరిగిందని తెలిపారు.జీవో-68 నిబంధనల ప్రకారం గ్రామంలోని ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని,సామాజిక దూరం పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో, పనిచేయుచున్న స్థలాలలో, వ్యాపార లావాదేవీల విషయంలో పండుగలు వివాహా వేడుకలు, గ్రామలలో కరోనా వ్యాధిని నియంత్రిచటంలో ముందుగా జాగ్రత్తలు తీసుకున్నారు. ,ప్రయాణిస్తున్న సందర్బాలలో పై నియమాలను పాటించాలని తెలిపారు. జీవో-69 నిబంధనల ప్రకారం సభలు, సమావేశలు,ఊరేగింపులు, విందులు చేయరాదన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే పండుగలకు అనుమతి లేదని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో 100 కు డైల్ చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జనార్దన్ రెడ్డి , పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## "ఆత్మహత్యలు వద్దు".."పోరాటాలే ముద్దు"

### ప్లే కార్డులతో డివైఎఫ్ఐ నాయకుల నిరసన




ఆసిఫాబాద్ జిల్లా మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, "ఆత్మహత్యలు వద్దు", "పోరాటాలే ముద్దు" అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 130 వ జయంతి పురస్కరించుకొని బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు ప్లే కార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందని, కేంద్రంలో ఆయా శాఖల లో కోట్ల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా మాయ మాటలు చెప్తూ కాలం గడుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఇంటికి కో ఉద్యోగం తో రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని కెసిఆర్ మాయమాటలు చెప్పి ఇప్పటివరకు ఆయా శాఖలలో పోస్టులను భర్తీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత అనేక ఖాళీలు ఏర్పడ్డాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగ యువతను కలుపుకుని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సహాయ కార్యదర్శి ఆర్ కె, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొర్కుటే శ్యామ్ రావు, నాయకులు దుర్గం నిఖిల్, శివ కుమార్, శంకర్, హేమాజీ, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.